# జరగని కథ కోసం

బొల్లిముంత శివరామకృష్ణ



అది జనవరి 26 భారత దేశం 'స్వతంత్ర భారతం'గా ఆగక 'భారత రిపబ్లిక్' అయిన పర్వదినం

అది ఆ కుర్రకుంకకి తెలియదు

ఆరోజు, ఆ స్కూలు-ఎలెక్షన్లకి ముందే గాని, వెనక ఎన్నడూరాని మంత్రిగారు, రాక రాక వస్తున్నారు. వచ్చి ఐదు నిమిషాలు ఆగి, జండా ఎగరవేసి చిన్న ఉపన్యాసం చేసివెళ్తారు.

ఆ స్కూళ్ళోని రెండు ముఠాలూ, పోటీలు పడిఆ ఐదు నిమిషాల ఉత్సవానికిచేరి, ఐదువేలూ ఉత్సాహంగా ఖర్చు పెడుతున్నారు.

అదీ ఆ కుంక కుర్రకి తెలియదు. ఆ మంత్రిగారు ఏం మంత్రిస్తారో, ఆయన వస్తే పోతే, యింత ఆర్భాటం ఎందుకు చేస్తారో, చేసి ఏమి సాధిస్తారో అదీ వాడు ఎరుగడు

ఆ కుర్రకుంకకి తెలిసిందల్లా — ఆ రోజున ఆ ముఠా, యీ ముఠా, పోటీలు పడి, తెగబడి, బస్తాలకొద్దీ బియ్యపండి అన్నం రాసులు పడబోస్తున్నారని,

రోజూ అన్నం తెచ్చి పెట్టే అమ్మ మూడు రోజులుగా మంచాన పడివుంది. అమ్మ ఒళ్ళంతా జ్వరంతో మండి పోతుంటే, వాడి కడుపు ఆకలితో మాడి పోతోంది.

క్రితంరోజు సాయంత్రమే పక్కింటి పాలేరు కుర్రాడు బలే హుషారుగా వచ్చాడు. రేపు-ఆ పేపు ఆ సాములూ, ఈ పేపు ఆ సాములూ, చెరిజూరవై జతల కాడిగట్టిన జోడెడ్లతో పాటు వూరేగుతారనీ, ఇంటింటా, ప్రతి వీధినా, ఊరంతా జండాలు గాలిలో ఎగురుతుంటాయనీ, చుట్టుపట్ల ఎన్నో ఊళ్ళనించి జనం తిరనాళ్ళలాగా వచ్చిపడతారనీ, పట్నంపోయేరోడ్డుకి ఆ పక్కన వారూ, ఈ పక్కన వీరూ పెద్ద పెద్ద అంగులు కడుతున్నారనీ, ఒకదానికంటె ఒకటి పోటీగా పెద్ద ఎత్తు జండా స్తంభాలు నిలబెడుతున్నారనీ, ఆ వీధినా ఈ వీధినా బస్తాలకొద్దీ బియ్యం వండి అన్నంరాసులు పడబోస్తారని, కొత్త కొత్త దుకాణాలు వెలుస్తున్నాయనీ, చాలా చాలా చెప్పాడు.

అప్పుడయితే — వాడు చాలా చాలా తిరిగి తిరిగి చూడాలనుకున్నాడు. కాని — అమ్మ మూలుగుటలో అవన్నీ అడుగున పడి, అన్నంరాసులు మాత్రమే వాడి నోట్లో నిలబడి, నీళ్ళూరిస్తున్నాయి.

ఆ రాత్రంతా కన్నుతెరిస్తే అదే ఆలోచన కన్నుమూస్తే అదే కల.

తెల్లవారింది. తెల్లవార్లూ మూలుగుతున్న అమ్మతో—"అమ్మా ఆకలేస్తోందే" అన్నాడు భగుపమండే చేత్తో వాడిచల్లటి వీపు నిమిరింది అమ్మ.

"దొరలు యివాళ అన్నం బంతులు పెడుతున్నారట"

"ఊఁ" అని నీరసంగా మూలిగింది అమ్మ.

"బంతి కూటికి పోతానమ్మా"

"ఊఁ" అని మూలిగి కంటనీరు పెట్టుకుంది, అమ్మ.

"నీకూ కొత్త కట్టుకొస్తానమ్మా"

"ఊఁ" అనే మూలిగింది, అమ్మ.

ఆ "ఊఁ" లు-అమ్మ రోగానికే మూలుగులో, తన ఆగానికే అనుమతులో, వాడి కాలోచనలేదు.

చినిగి తీరండా లెత్తున్న అరలాగూను మెలిపెట్టిదోపి, ఓ చిన్న పాచీర చలి

కంఠంగా మెడకి చుట్టుకుని, బజారున పడ్డారు.

బజార్లన్నీ తోరణాలు కట్టివున్నాయి. వాకిళ్ళన్నీ మూడు రంగులతో ముగ్గులు పెట్టివున్నాయి. వచ్చేజనం పోయేజనం కిటకిటలాడుతోంది ఊరు.

అచ్చంగా, ఒకే రకంగా, బట్టలు వేసుకుని, టోపీలు పెట్టుకుని, బారెడు బారెడు కర్రలుపట్టుకొని ఓ జనప్రవాహం ఊరి ఉత్తరానికి వెళ్తోంది వాళ్ళు వలంటీర్లు. అందరికంటే ముందుగా భోజనాలుచేసి డ్యూటీల్లోకి వెళ్ళిపోతారట. వాళ్ళని చూడ ముచ్చటగా వుంది కుర్రకుంకకి. వాళ్ళ వెంబడేపోయాడు. పూరికతంగా రెండేకరాల చుట్టూ ప్రహరీలో ఏకాకిగా నిలబడివున్న మేడ దగ్గరికి పోయింది ప్రవాహం.

వీధి మలుపులో దిమ్మెమీద నిలువెత్తున నిలబడివుంది గాంధీజీ విగ్రహం. నిత్యమూ దానిమీదావుండే దుమ్మూ, కాకిరెట్టలూ కడిగి శుభ్రంగా నిగ నిగలాడుతోంది విగ్రహం. ఎప్పుడూ వుత్తిచేవుండే విగ్రహం చేతిలో ఈరోజు పెద్దకర్రా, దాని చివరజెండా, రెప రెపలాడుతోంది.

మేడమీది వరండాలో కుట్టుమిషన్లు బర్ ర్ ర్ ర్ మంటూ జెండాలు కుట్టి పోస్తున్నాయి, కుట్టేజెండాలు కుడుతూ వుంటే, కుట్టినవాటికి అశోకచక్రాలు రాంటాలూ ముద్రలు వేస్తుంటే, వేసిన జెండాలు ఆరవేస్తుంటే ఆరినవి కర్రలకి తొడుగుతున్నారు.

ప్రహరీ బయట ఎడ్ల కొమ్ములకి రంగులు పూస్తున్నారు. ఒంటిన గులాం చల్లుతున్నారు మెడలకి గంటలు కడుతున్నారు

"దక్షిణపు వీధి మేడదగ్గర యింకా తమాషాలున్నాయట" మరో కుర్రాడు చెవిలో ఊదాడు.

కుర్రకుంక అక్కడికి వురికి చూదామని ఉవ్విళ్ళూరాడు.

కాని – మేడలోనించి వంటసువాసన గుప్పుమనిపించి. ఆ వాసనకి కూర్చుంటున్న బంతులు కనిపించి. ఉక్రోషంతో, పేవూ అడుగున బడ్డ ఆకలి — గుప్పున రెండింతలుగా పైకివచ్చింది.

కుర్రకుంక గేటుదాకా పోయాడు. ఇనపగేటు మూసుకునివుంది. ఆ బంతిని చూస్తే నోరూరింది. ఆ బంతిలో వాళ్ళ వాటమూ, తన వాటమూ తల్చుకుంటే భయంతో నోట తడిఆరింది

అటూ యిటూ వచ్చేపోయే వాళ్ళు కుర్రకుంకని రెండుసార్లు అదిలించి పోయారు. కాని కుర్రకుంకకి ఆశా, ఆకలీ చావలేదు గేటు వార నిలబడి తొంగిచూస్తూనే వున్నాడు.

ఓ బంతిలేచింది మరో బంతికి వలంటీర్లు తొక్కిసలాడి తీసుకుంటూపోయి, బలవంతు లెవ్వరో వారిదే ధర. అనిపించేట్లు ఆక్రమించుకుంటున్నారు.

ప్రహరీలోపలం ఒకమూలగా వున్న సిమెంటుతొట్లో ఎంగిలి విస్తళ్ళు వచ్చి పడుతున్నాయి. బంతిముందు అచుల వరుచుకుంటున్నాయి అన్నపువళ్ళాలు. రాకెట్లలో వచ్చి పడుతున్నాయి.

అన్నం పరబ్రహ్మ స్వరూపం. అది కళ్ళపడుతూనే కుర్రకుంక ఆత్మగంతులు వేస్తుంది. కడుపులో పడితే పరమాత్మ పసిగుడ్డు పెడుతుంది

అలాగా చాటున నక్కిచూస్తూ — "మంత్రిగారు రోజూ రోజూ వస్తే బాగుండును" అనుకున్నాడు.

మంత్రిగారు ఎందుకు వస్తారో, ఎందుకు రావాలో, వాడికి తెలియదు. ఈ యిరవై ఏళ్ళ స్వరాజ్యం తర్వాతకూడా తన అమ్మ ఒక్కరోజూ మంచానపడితే కంచంలో ఎందుకు మెతుకులు కనబడ్డం లేదో అదంతానీ వాడికితెలీదు.

మంత్రిగారు వస్తే అన్నం పెడుతుంటారు గనుక, ఆయన రోజూవస్తే అన్నం రోజూ దొరుకుతుందనే వాడి ఆశ.

వలంటీర్ల బంతులన్నీ అయిపోయాయి సందడి తగ్గింది. కాని ఈ గేటు తెరుచుకోలేదు. తనలాంటి వాళ్ళనెవ్వరినీ పిలవలేదు. అలాంటి వాళ్ళెవళ్ళా లోపల అగుపించనూలేదు

కుర్రకుంకకి కూటియావ యెక్కు-




ఎల్లప్పుడూ
రాలీస్ టీ & కాఫీ
లనే వాడండి
ప్రాతినిధ్యము లేనిచోట్ల డీలర్సు కావలెను
వివరములకు :
రాలీస్ టీ & కాఫీ గాంధీనగర్ – విజయవాడ – 3

వయింది. ఆకలి బాధ మెక్కువయింది. దొంగచాటుగా గేటు క్రిందుగా దూరే వాడు. పూలమొక్కలు, చెట్లచాటుగా ప్రాకుతుంటూ ఎంగిలి ఆకుల గుట్టంవేపు పోతున్నాడు. ఎంత అన్నం! ఎన్ని కూరలు!! ఎన్నెన్ని ....!!!

'ఎంగిలి' అన్న ఏవగింపే వాడికి పట్టలేదు. పంచ భూతాలకంటె అతీత మైన భూతం ఆకలి. ఆ భూతం ఆవ హించిన వాడికి ....

'అన్నాతురాణాం నరుచిర్న పక్వం' మాత్రమేకాదు. 'నభయం నలజ్జా'కూడా.

అలా అలా పాకుతుంటూ పోయి, ఎంగిలి ఆకుల కుండీ వెనకచేరాడు. యింతలు కళ్ళు చేసుకుని చూచాడు.

పప్పు, పూర్ణాలు .... సగం కొరికి నవో తుంపినవో ముక్కలూ, తొక్కలూ కనిపించాయి.

'ఇవి అమ్మకి' అనుకుంటూ వంగి వంగి ఏరుతున్నాడు.

'గుర్రు'మని వినిపించి కళ్ళెత్తాడు.

కొంత దూరంలో సింహంలా విర్రు న్నది. ఆ యింటివారి అల్సేషియన్ కుక్క....కుర్ర కుంకకి గుండెలు జారాయి. చేతిలో పూర్ణం తొక్కలు క్రిందకి రాలాయి. కుండీచాటున నక్కాడు. మళ్ళీ చూచాడు. కుక్క అక్కడే నిల బడివుంది. చెయ్యెత్తే గుర్రుమం టోంది పళ్ళుచాస్తోంది

ఇక లాభంలేదు మళ్ళీ మెల్లగా చెట్లను చాటుచేసుకుని పాకుతుంటూ పోవాలనుకున్నాడు. కాని అల్సేషియన్ తన ప్రక్కగానే, తననే చూస్తూ వస్తోంది.

పాకి పాకి, గేటుదగ్గరికి వచ్చి లేచి పరుగెత్తబోయాడు ఆ కుక్క అంత కంటే వేగంగావచ్చి మీదపడింది. అదృష్టం బాగుంది కుర్రకుంక లాగు మాత్రమే కుక్కనోటికి అందింది. ఆ పెనుగులాటలో లాగుమొత్తం కుక్కకే దక్కింది. అది దాన్ని అటూ యిటూ

విదిలించి, ఆడేటంతలో – కుంక కుర్ర, గేటు క్రిందుగా జారబడ్డాడు. గేటు చువ్వలు పట్టుకుని పైనున్న పాకిరా పోయింది

పదేళ్ళ కుర్రకుంక, దిసమొలతో వీధిలోకి వచ్చిపడ్డాడు అమాంతం సిగ్గు పడ్డాడు రివ్వున బాణంలా దూసుకు పోయి, ప్రహరీకి గాంధీ విగ్రహానికి మధ్యపడ్డాడు, అలా భారతభూమిలో పవిత్రాతి పవిత్రమైన మానరక్షణం చేసుకున్నాడు.

ఆ కుర్ర-కుంక—కూడూ, గుడ్డా కరు వైనా స్వతంత్ర భారత భావిపౌరుడు, 'నేటి బాలలే రేపటి పౌరులు' అన్న సూత్ర ప్రకారం-పురోగామి భారతానికి పునాదిరాయి విగ్రహంచాటున నక్కి—బయటికి రాలేదు.

ఎలా వస్తాడు? అమ్మ కాపాపోతే, ఏమోగానీ, ఇంతవరకూ అడుక్కోటం ఎరగని వాడు. అమ్మ చెప్పిన 'అదు


మిత్రులకు ఖాతాదారులకు అభిమానులకు నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు

Manorama
FANCY CENTRE

బీసెంటురోడ్డు | గవర్నరుపేట

విజయవాడ 2

మాచే ప్రారంభించబడిన

మనోరమ ఫ్యాన్సీ సెంటరు

అన్నిరకముల ఫ్యాన్సీ, ప్లాస్టిక్ ఎలక్ట్రికల్, లెదరు సూట్ కేసు వగైరా వస్తువులు కంగన్, క్రోకరి, అన్నిరకముల ప్రెజెన్ టుక్కర్లు సరసమైన ధరలకు లభించును.

వివాహాది శుభకార్యముల బహుమతులకు మా షోరూంకు దయచేయండి.

ఒకసారి దయచేసిన మీకే తెలియగలదు.

అభినందనలతో
కిరణ్మయి మెడికల్ స్టోర్సు, ఉయ్యూరు.
జి. వి. రామారావు

కోవటం తప్పను' తీర్మానించుకున్నారు. ఈ రోజైనా అన్నం పెడతారంటే వచ్చాడుగానీ, అడుక్కు తినాలంటే రాలేని వాడు యిప్పుడు ఎవర్ని అడుగు తాడు ?

మంత్రిగారినా ? అయిన పవిత్ర భారతదేశమే పరాయిదేశాలను అడుక్కుంటోంది మనిషికేం ? అడుక్కో మంటాడా?" దేశం పవిత్రమైంది అది అడుక్కోడమూ పవిత్రమే, కాని మనిషి అలా కాదంటాడా ?...."

దేశం ప్రస్తుతం అప్పులూ, ముందు ముందు తిప్పలూ, తెస్తోందనిగానీ, ముష్టి చిప్పలు, పరాయి వాళ్ళముందు చాస్తోందనిగానీ, ఆ అమ్మకి కొడుక్కి తెలియదు. ఈ దేశంలో పెద్ద పెద్ద వాళ్ళు వుతున్న వాళ్ళంతా — లైసెన్సులూ పర్మిట్లూ, లంచాలూ, ఓట్లూ, లాభాలూ, సీట్లూ, అడుక్కుంటూ పడుక్కుంటారని అసలే ఎరుగరు .... యిప్పుడు ఏమని అడుగుతాడు ?

కుర్రకుంక అదృష్టవంతుడే యింతకు ముందు ఒక్క కాలు పట్టుకోకుండా చేసిన అదృష్టమే యిప్పుడు పెద్ద గాలిని పంపించింది. అదీ సుడిగాలి ఆ గాలి ఎక్కడినుంచి తెచ్చిందో ఓ పెద్దజెండాని మోసుకుంటూ వచ్చి గాంధీ విగ్రహం చేతిమీద పడేసింది. ఆ చేయి ఆ జెండాని కుర్రాడిమీదికి జారేసింది

ఆ కుర్రముఖం ఆనందంతో ఎర్రగా పూచింది జెండా వచ్చినవేపు చూస్తే గాంధీజీ విగ్రహం బోసినోటితో చిరు నవ్వులు ఒలకబోసింది.

కుర్రకుంక గబగబా ఆ జెండాను మొలకి చుట్టుకున్నాడు. విగ్రహాన్ని దాటు కుని, వీధినపడి రయ్యిన పరుగెట్టు తున్నాడు.

జనం కళ్ళు అన్నీ అతనిమీదే. జెండాని మొలకిచుట్టుకోడం కొత్తగదూ! కొత్తొక వింతగదూ!

"జెండా పవిత్రమైంది"అన్నా రెవరో

"కనుకనే-మనిషికో మంచిచేశాను" అంటోంది జెండాగుడ్డ. కుర్ర కుంక ఒంటిని అంటుకుపోతూ.

"జెండా వూంచారహేహమారా"

"స్వాతంత్ర్యం కోసం పోరాడిన జెండా. స్వాతంత్ర్యం తెచ్చిన జెండా, దేశ దేశాలా మన పవిత్ర భారతానికి ప్రాతినిధ్యం వహించేజెండా, అలాంటి జెండాని, వాడు మొలకి చుట్టుకుని అపవిత్రం చేశాడు. అవమాన పరిచాడు." అన్నారు జనం.

"వాడికా జెండా ఎవరిచ్చారు ?"

"దొంగిలించాడు"


"దొంగ – దొంగ"

జనం కుర్రకుంక వెంటబడ్డారు. కుర్ర కుంక పట్టుబడ్డాడు, జాతి పతాకాన్నే అవమానించిన నేరానికి, ద్రోహానికి, పోలీసుల చేతుల్లోపడ్డాడు.

జనవరి 26న, మంత్రిగారు వచ్చే సమయాన, ఇలాంటి మహా ద్రోహం చెయ్యటం ఒక్కడివల్లా అయ్యేదికాదు, దీని వెనక కొందరు విద్రోహులు.


మిత్రులకు శ్రేయోభిలాషులకు సంక్రాంతి శుభాకాంక్షలు

భారతదేశంలోని ప్రజలు అగరువత్తులు వెలిగించి భగవంతుని పూజించడం ఆచారమై వున్నది. అందులో అంబికా దర్బార్ బత్తి వెలిగించుట మొదలు పెట్టడమంటే వారివారి అదృష్టమునకు మొదటిమెట్టు అయివున్నది. అంబికా దర్బార్ బత్తి అంటేనే యిప్పుడు ఒక ఉన్నతస్థానం అలంకరించి ఉన్నది.




తయారు చేయు మరియు ఎగుమతి చేయువారు :

అంబికా కెమికల్ ప్రొడక్ట్సు (రిజిష్టర్డు)

ఏలూరు (ఆంధ్రప్రదేశ్ - ఇండియా) ఫోన్ నెం 216

కొంత ప్రాముఖ్యం వుంది. అది జాతీయమా? విదేశీయమా? పోలీసు ఆఫీసర్లు కూపీలు లాగడానికి కుర్రకుంక కొంపలు విరుస్తున్నారు. అందో జనుకువచ్చిన పోలీసు మొత్తం, చుట్టూ పహారాలిస్తున్నారు. మంత్రిగారి చూడ వచ్చిన జనం. ఆ విద్రోహం తెలుసుకోటానికి అక్కడే గుంపులుగూడి చుట్టూ ప్రహరీకట్టారు.

అనుకున్న టైముకు అరగంటలు ఆలస్యంగా వస్తూన్న మంత్రిగారి కారు రోడు పొడుగునా ఎందో జనం లేదు. రోడ్డుమీద ఆహ్వానించే జనంలేరు. ఆగకుండానే సాగిపోతోంది కారు. మహా వేగంగా. అరుగంటల్లో అరగంట ఆదా అయినా మంచిదేనని ....

కొడుకు కుర్రకుంకని పోలీసులు పట్టుకుపోయారని విన్న రోగిష్టి అమ్మ.... 'ఎక్కడా ఏమిటా' అని అడక్కుండానే కొడుకా, నా కొడుకా, అంటూ రోడ్డు కడ్డంగా పరిగెడుతోంది.

కొడుకు ఆలోచన. కొడుకు రూపమూ తప్ప మరే ప్రపంచమూ లేని ఆ తల్లికి—రోడ్డుగుండా ప్రవాహంలా వరదలా వచ్చి పడుతోన్న కార్లుగానీ, హారన్ల మోతగానీ, కనపడ్డమూ వినపడ్డమూ లేదు. రోడ్డు కడ్డంపడింది. మంత్రిగారి కారుకిందే పడింది.

అంత వేగంగావచ్చే మంత్రిగారి కారుకు అమాంతం సడన్ బ్రేకువేస్తే మంత్రిగారికి ప్రమాదం గనుక, డ్రైవరు ఆ అమాయకత్వానికి పూనుకోలేదు. కారు ఆ తల్లి మీదుగా పోయింది. మంత్రిగారు ఓ క్షణం ఆలోచించినా "ముందుకే ముమ్ముందుకే" అన్నది ముందున్న కార్యక్రమాలూ కర్తవ్యాలూ –

ఆ కారు, దానివెనక సెక్రటరీలు, కలెక్టర్లు ఆఫీసర్లు, మంత్రిగారి రా(జ) బంధువులు, బంధుషలు, వారితో పని వున్నవారు, లేనివారు, అందరినీ అన్నీ కార్లూ, జీపులూ ఊరురా ఊరేగింపుకు రెడీమేడ్ జనాన్ని తోలుకుపోతున్న లారీలూ....అన్నీ యికనన్నీ అమిత వేగంలో వెళ్ళిపోయాయి.

అన్నీ పోయాక రోడ్డుమీద నెత్తుటి మరకలూ, అక్కడా యిక్కడా ఏవో కల ముక్కలూ తప్ప, వలావా మనిషని గానీ, జంతువనిగానీ చెప్పటానికి వీలుగావంతగా చిదపలు చిదపలై పోయింది ఆ తల్లి ....

ఆ తల్లి కొనవూపిరితో వున్నా, జైలులో కుర్రకుంక ఆ నెత్తురు మడుగు తన తల్లిదేనని విన్నా, మంత్రిగారు ఆ క్షణమే ఆగి ఈ కథ ఏమిటిఅన్నా?.... యిరవై ఏళ్ళ స్వరాజ్య జీవితంలో కూడా గుడ్డా లేకపోవటమే ఈ కథకి కారణాలుగా ఔతవనేని. హృదయముంటే ఆలోచిస్తే, ఆచరణలోకి తెస్తే, ముందు ముందు జనవరి 26 లంటావా ఇట్లాంటి కథలు లేనివిగా, కనీసం కథలకి కారణాలు కానివిగా వుండేవి.

కాని "అయితే గియితే"—అని మన ఆశలే తప్ప అవేవీ జరుగలేదు .... యిక జరుగుతాయన్న ఆశాలేదు.... ★


మా ఖాతాదారులకు, అభిమానులకు, సంక్రాంతి శుభాకాంక్షలు.

ఎన్నిక – మన్నిక ఏది కావలసినా

సరికొత్త తరకాలలో రేడియోలు, ట్రాన్సిస్టర్లు ఆంప్లిఫయర్లు, టేపురికార్డర్లు, సౌండ్ సినిమా ప్రొజెక్టర్లకు మా షాపుకు దయచేయండి!

Phone : 7349

# జూపిటర్ కమర్షియల్ కార్పొరేషన్

సత్యనారాయణపురం, విజయవాడ-3

మీ సేవకు ఎల్లప్పుడూ వేచివుందుము రిపేరింగు మా ప్రత్యేకత

## డూప్లెక్స్ కమర్షియల్ కార్పొరేషన్

సత్యనారాయణపురం, విజయవాడ-3